

నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365

WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...



రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి దర్శిని ఆహ్వానం పలుకుతుంది. తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

రంగారెడ్డి శుక్రవారం 03-04-2026 సంపుటి: 01 సంచిక : 287 వెల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Ranga Reddy Friday 03-04-2026 Volume :01 Issue: 287 RS: 2 Pages:08 Editor : Katta HimaPavani

Contact Number
9059328777




## అమరావతికి ఆమోదముద్ర

- రాజ్యసభలోనూ ఏకగ్రీవం
- బిల్లును రాష్ట్రపతికి పంపనున్న కేంద్రం
- రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదల

న్యూఢిల్లీ,

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. ఈ బిల్లు రాజ్యసభలో గురువారం ఆమోదం పొందడంతో..

-మిగతా 2 లో



## ఢిల్లీలో దోస్తీ.. రాష్ట్రంలో కుస్తీ!..

- ఇండియా కూటమి పార్టీల తీరు
- లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ
- అసెంబ్లీ ఎన్నికల్లో ముఖాముఖీ ఢీ

న్యూఢిల్లీ

కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్న ధ్యేయంతో ఏర్పడిన ఇండియా కూటమి అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం 'ఎవరికి వారే యమునా తీరే' అన్నట్టు వ్యవహరిస్తున్నది. ఢిల్లీ నుంచి మహారాష్ట్ర ఎన్నికల వరకు ఇదే తీరు. పిల్లీ పిల్లీ కొట్టుకుని కోతికి అప్పగించినట్టు కూటమిలో ఐక్యత లేమి బీజేపీకి వరంలా మారుతున్నది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలన్న ఏకైక లక్ష్యంతో 2023లో దేశంలోని 26 విపక్ష పార్టీలు కలిసి ఇండియా కూటమిని ఏర్పాటు చేసుకున్నాయి. అయితే ఈ కూటమి బీజేపీని దెబ్బతియడం మాత్రం దేవుడెరుగు, అసలు నిలబడగలదా? అని చాలా మంది సందేహపడ్డారు. అయితే ఈ కూటమి తన లక్ష్యాన్ని చేరుకోలేకపోయినా అధికార బీజేపీని మాత్రం దెబ్బతీసిందని చెప్పవచ్చు. 2024 లోక్‌సభ

-మిగతా 2 లో

# కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

### కేసీఆర్ ఇష్టానుసారం కాళేశ్వరం నిర్మాణం

- ఎటిఎంలా ప్రాజెక్టు వాడుకున్న కేసీఆర్
- ఐదు మండలాలపై ఆనాడు నోరు మెదపని కెసిఆర్
- అవినీతిపై కేసీఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్
- రాజ్యసభలో సురేశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి




న్యూఢిల్లీ

రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాళేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు.

-మిగతా 2 లో

## హిమంత శర్మ దేశంలోనే 'అత్యంత అవినీతి సీఎం'

- ప్రధాని మోడీ, అమిత్‌షా, హిమంత శర్మలు 'ల్యాండ్ ఎటిఎం' ఏర్పాటు చేశారు



గువహటి


హిమంత బిస్వా శర్మ దేశంలోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి అని కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం పేర్కొన్నారు. బకాజన్ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి రతన్ ఎంగ్తికి మద్దతుగా జరిగిన ఎన్నికల సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ, అమిత్‌షా, హిమంత శర్మలు 'ల్యాండ్ ఎటిఎం' ఏర్పాటు చేశారని, పేదలనుండి


-మిగతా 2 లో

## యుద్ధాన్ని ఆపేది లేదు..

- అమెరికాకు అవమానం తప్పదు..
- తేల్చిచెప్పిన ఇరాన్

2





## సన్‌రైజర్స్ పవర్ పంచ్

- 65 రన్స్ తేడాతో కోల్‌కతాపై విజయం
- నితీశ్ ఆల్‌రౌండ్‌షో
- చెలరేగిన క్లాసెన్, అభిషేక్, హెడ్
- ఉనాద్కట్‌కు మూడు వికెట్లు

కోల్‌కతా

ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 65 పరుగుల తేడాతో ఘన విజయం సాధిం చింది. తొలుత ఓపెనర్లు అభిషేక్ శర్మ(48; 21బంతుల్లో 4ఫోర్లు, 4సిక్సర్లు), హెడ్(46; 21బంతుల్లో 6ఫోర్లు, 3సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌కి తోడు క్లాసెన్(52) అర్ధసెంచరీతో రాణించడంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 226 పరుగుల

-మిగతా 2 లో

## గాజాలో శైశవయాత్ర!

2



# కాళేశ్వర జలాలు చూపిస్తం.. వచ్చే దమ్ముందా!


### కిషన్‌రెడ్డి వ్యాఖ్యలకు హరీశ్‌రావు కౌంటర్

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి హరీశ్‌రావు సవాల్
- మీ వ్యాఖ్యలే కాంగ్రెస్, బీజేపీ పొత్తుకు సాక్ష్యం
- ఆర్థిక సర్వే రిపోర్టు మీ కండ్లకు కనిపించదా?
- గడ్కరీ,సీడబ్ల్యూసీ చైర్మన్ ప్రశంసలు అబద్ధమా?
- ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపి తెలంగాణకు ద్రోహం చేసింది బీజేపీయే

హైదరాబాద్,

: కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్, బీజేపీ మధ్య చీకటి పొత్తుకు సాక్ష్యమని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్‌రెడ్డి కొనసాగిం చారని దుయ్యబట్టారు. 'ప్రపంచంలోనే అతి పెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరాన్ని నిర్మించడం అబద్ధమా? 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా? ఈ రోజు, ఈ నిమిషానికి మండుటెం డల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాలువల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధ మా? ఏది అబద్ధం కిషన్‌రెడ్డీ? పంట పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం. మరి వచ్చేందుకు మీకు దమ్ముందా?' అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. 'మీరు క్యాబినెట్ మంత్రిగా ఉన్నారుఏ ప్రభుత్వమైనా ప్రజాధనం తోనే నిర్మాణాలు చేస్తుందన్న విషయం

-మిగతా 2 లో





## 53 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెర

- 53 సంవత్సరాల తర్వాత మళ్లీ చంద్రుడి చెంతకు!
- అమెరికన్ల జాబిల్లి యాత్ర ప్రారంభం
- నాసా ఆర్టెమిస్-2 విజయవంతం
- చంద్రుడి వద్దకు ఓరియన్ రాకెట్

న్యూయార్క్

అంతరిక్ష పరిశోధనల్లో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కతమైంది. 53 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ మానవుడు మళ్లీ చంద్రుడి వద్దకు పయనమయ్యాడు. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రమండల యాత్ర 'ఆర్టెమిస్-2' దిగ్విజయంగా ప్రారంభమైంది. గురువారం తెల్లవారుజామున 4.06 నిమిషాలకు ఈ ప్రయోగం మొదలైంది. ఈ ప్రాజెక్టులో భాగంగా నలుగురు వ్యోమగాములు చంద్రుడి సమీపానికి వెళ్లి పరిశోధనలు చేయనున్నారు. నలుగురు

-మిగతా 2 లో



## నిర్భయంగా ఓటేయండి..

- టీఎంసీని బంగాళాఖాతంలో కలపండి..
- బెంగాల్ ప్రజలకు అమిత్ షా పిలుపు

న్యూఢిల్లీ

పశ్చిమ బెంగాల్ ప్రజలందరూ నిర్భయంగా ఓటేయాలని, అధికార టీఎంసీని బంగాళాఖాతంలో కలపాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాజధాని కోల్‌కతాలో బీజేపీ గురువారం నిర్వహించిన ర్యాలీలో షా ప్రసంగించారు. ఈ సందర్భంగా అధికార టీఎంసీపై, సీఎం మమతా బెనర్జీపై కీలక వ్యాఖ్యలు చేశారు. టీఎంసీ గూండాలకు ఈసారి ఓటర్లు ఎవరూ

-మిగతా 2 లో

## భారత్‌కు ఇజ్రాయిల్ లైట్ మెషిన్ గన్స్

- అదానీ గ్రూప్, ఐడబ్ల్యూఐల సంయుక్త సంస్థల మధ్య డీల్ కోసమే మోడీ టూర్ ?
- 'మేక్ ఇన్ ఇండియా' పేరిట సాంకేతికత బదిలీ
- 41వేల తుపాకులకు కుదిరిన భారీ ఒప్పందం

న్యూఢిల్లీ

భారత్– ఇజ్రాయిల్ రక్షణ ఒప్పందాలు సజావుగా సాగుతున్నాయి. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా ఇజ్రాయిల్‌కు చెందిన ఒక ప్రముఖ ఆయుధాల తయారీ సంస్థ తేలికపాటి మెషిన్ గన్ (ఎల్‌ఎంజీ )లను భారత్‌కు సరఫరా చేసింది. భారత్, ఇజ్రాయిల్ మధ్య 41వేల తుపాకులకు సంబంధించి భారీ ఒప్పందం కుదిరింది. అయితే తొలివిడతలో భాగంగా గత వారాంతంలో 2వేల

-మిగతా 2 లో



# 53 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెర

మొదటి తరువాయి

వ్యోమగాముల బందం చంద్రుని చుట్టూ పది రోజుల పాటు ప్రయాణించి, అంతరిక్ష చరిత్రలో సరికొత్త రికార్డులను సష్టించబోతోంది.

విజయవంతమైతే..నేరుగా చంద్రుడి పైకి

ఆర్టెమిస్-2 అనేది ఒక ప్రయోగం మాత్రమే కాదు. చంద్రునిపై శాశ్వత మానవ ఉనికిని ఏర్పాటు చేసే 'ఆర్టెమిస్ ప్రోగ్రామ్'లో అత్యంత కీలకమైనది. చంద్రుని ఉపరితలంపై మనుషులను దించడానికి ముందు చేసే కీలక పరీక్షలాంటింది. వాస్తవానికి ఈ ప్రయోగం ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి షెడ్యూల్ ప్రకారం సాయంత్రం 6:24 గంటలకు జరగాల్సి ఉంది. అయితే కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తడంతో నాసా సాంకేతిక బందాలు సత్వరమే స్పందించి సమస్యను పరిష్కరించడంతో ప్రయోగం సజావుగా సాగింది.

ఈ పది రోజుల యాత్రలో వ్యోమగాములు కీలక పరిశోధనలను చేయనున్నారు. భూమి నుంచి సుమారు 4 లక్షల కిలోమీటర్ల అవతలికి వీరు వెళ్లే అవకాశం ఉంది. వ్యోమగాముల ప్రాణాలను రక్షించే లైఫ్ సపోర్ట్ సిస్టమ్స్, కమ్యూనికేషన్, నావిగేషన్ వ్యవస్థలు చంద్రుని వద్ద ఎలా పనిచేస్తాయో వీరు పరిశీలించనున్నారు. ఈ మిషన్ విజయవంతమైతే, 'ఆర్టెమిస్ -3' ద్వారా చంద్రునిపై మనుషులను నేరుగా దించే ప్రక్రియ మరింత సులభతరం కానుంది. 1972లో అపోలో-17 తర్వాత, మళ్లీ ఇప్పుడు మానవ మేధస్సు చంద్రుడిని తాకేందుకు సిద్ధమైంది. భవిష్యత్ పరిశోధనలు, ప్రయోగాలలకు ఇది కీలకం కానున్నది.

# నిర్భయంగా ఓటేయండి..

మొదటి తరువాయి

భయపడవద్దని అమిత్ షా సూచించారు. "ఈసారి ఓటర్లకు భయం లేదు. బెంగాల్ ఓటర్లు ఓటు వేయకుండా ఏ గూండా అడ్డుకోలేడు. భయం లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. టీఎంసీని బంగాళాఖాతంలో కలపాలి. భవానిపూర్‌లో మార్పు కోరుకుంటున్నారా.. లేదా..? మీరు సువేందు అధికారికి ఓటు వేయాలి అని అడిగేందుకు ఇక్కడికి వచ్చాను. ఈసారి బెంగాల్‌లోనే కాకుండా.. మమతా బెనర్జీ నియోజకవర్గమైన భవానిపూర్‌లో కూడా మార్పు రాబోతుంది" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బెంగాల్ బీజేపీ అధ్యక్షుడైన సువేందు అధికారి మమతా బెనర్జీ నియోజకవర్గమైన భవానిపూర్ నుంచి పోటీ చేస్తున్నారు. టీఎంసీ ప్రభుత్వాన్ని గద్దెదించడంతోపాటు మమత నియోజకవర్గంలోనే ఆమెను ఓడించాలనే లక్ష్యంతో బీజేపీ ఈ నిర్ణయం తీసుకుంది. గురువారం నాడు సువేందు అధికారి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి అమిత్ షా కూడా హాజరయ్యారు. ఆయన ఈ కార్యక్రమానికి హాజరుకావడం బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని, సువేందు అధికారి గెలుపునకు ఉపయోగపడుతుందని అక్కడి నేతలు అంటున్నారు. ఈ నియోజకవర్గాన్ని, మమత ఓటమిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ.. త్వరలో ఇక్కడ ప్రధాని మోదీతో కూడా ప్రచారం చేయించబోతుంది. పశ్చిమ బెంగాల్‌లో ఈ నెల 23, 29 తేదీల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి.

# గాజాలో శైశవయాత్ర!

గాజా సిటీ:



గాజాలో కొందరు చిన్నపిల్లలు తమ బొమ్మతో సరదాగా ఆడిన ఆట చూపరులకు కంటతడి పెట్టిస్తూ అక్కడి విషాద పరిస్థితులకు అద్దం పడుతున్నది. కొంతమంది పిల్లలు కలిసి ఒక బొమ్మను పాడెపై శవాన్ని ఎత్తినట్టు అతి జాగ్రత్తగా పైకెత్తి చిన్న స్ట్రెచ్చర్‌పై ఉంచి, శవయాత్ర మాదిరిగా దానిని మోస్తూ మెల్లిగా నడుస్తుండగా, మరికొందరు మౌనంగా నడుస్తూ వెళ్తున్న వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.ఒక శవయాత్ర పిల్లలకు కొత్త ఆటలా మారిందంటే గాజాలో నెలకొన్న విషాదం, శవయాత్రలు వారికి నిత్యకృత్యంగా మారిన పరిస్థితులను అర్థం చేసుకోవచ్చు. ఇజ్రాయెల్ దాడులతో ప్రతి రోజూ పదుల సంఖ్యలో పౌరులు మరణించడం, వారి అంతిమ యాత్రలు నిత్యకృత్యంగా మారడంతో పిల్లలు ఈ అంతిమయాత్రనే ఒక కొత్త ఆటగా భావించి ఆనందపడటం నిజంగా దురదృష్టమే

# భారత్‌కు ఇజ్రాయిల్ లైట్ మెషిన్ గన్స్

మొదటి తరువాయి

NE+EV 7.62x51 ఎల్ఎంజీ ఆయుధాలను భారత్‌కు అందించింది. అదనంగా మరో 4,000 యూనిట్లను ఈ ఏడాది చివరలో అందించనున్నట్లు ఇజ్రాయిల్ వెపన్స్ ఇండస్ట్రీస్ (ఐడబ్ల్యూఐ) ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంది.

**పీఎల్ ఆర్ సిస్టమ్స్ ద్వారా సరఫరా**

ఈ ఆయుధాలను అదానీ గ్రూప్, ఐడబ్ల్యూఐల సంయుక్త సంస్థ అయిన పీఎల్ ఆర్ సిస్టమ్స్ ద్వారా ఈ సరఫరా జరిగింది. ఇవి భారత్‌లో ప్రయివేట్ రంగంలో చిన్న ఆయుధాలు, మందుగుండు సామగ్రిని తయారుచేస్తున్న తొలి సంస్థగా పీఎల్ఆర్ సిస్టమ్స్ గుర్తింపు పొందింది. టెక్నాలజీ బదిలీ ప్రక్రియ విజయవంతంగా పూర్తవడంతో, దేశీయంగా తయారీ చేపట్టడం సాధ్యమైందని సంస్థ పేర్కొంది.

**ఎల్ఎంజీ ప్రత్యేకత ఏంటంటే!**

నెగెవ్ 7.62 ఎల్ఎంజీ అత్యంత తేలికైన మెషీన్ గన్స్‌లో ఒకటి. కఠిన పరిస్థితుల్లో కూడా అత్యంత కచ్చితత్వంతో పనిచేసేలా దీన్ని రూపొందించారు. ఈ ఆయుధాన్ని ఇజ్రాయిల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్) ఇప్పటికే ఉపయోగిస్తున్నాయి. లక్ష్యాన్ని చేరుకునే సామర్థ్యం వీటికి ఉంది. ఈ ఎల్ఎంజీకి సెమీ-ఆటోమేటిక్, ఫుల్-ఆటోమేటిక్ అనే రెండు రకాల విధానాలు ఉన్నాయి. అవసరాన్ని బట్టి భూమిపై మాత్రమే కాకుండా హెలికాప్టర్లు, వాహనాలు, నౌకలపై కూడా అమర్చే సౌకర్యం కల్పించారు.

**కచ్చితమైన లక్ష్యంతో టార్గెట్ ఛేదన!**

ఇది సైనిక చర్యల్లో విస్తృత వినియోగాన్ని అందిస్తుంది. దీని తేలికపాటి డిజైన్, అలాగే 7.62 మిల్లీమీటర్ గుండు సామర్థ్యం కారణంగా బలమైన కవర్‌ను కూడా ఛేదించే శక్తి దీనికి ఉంది. దీంతో పట్టణ యుద్ధ పరిస్థితుల్లో, ముఖ్యమైన ఆపరేషన్లలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. తక్కువ వెలుతురు కూడా కచ్చితమైన లక్ష్య సాధన కోసం పికాటిన్నీ రైల్స్, ట్రిటియం నైట్ సైట్స్‌ను ఇందులో అమర్చారు. అయితే, నాటో ప్రమాణాలకు అనుగుణంగా ఈ ఆయుధాలను రూపొందించారు. ఈ ఆయుధం దీర్ఘకాలిక వినియోగానికి అనుకూలంగా ఉంటుంది. అదనంగా కంప్యూటరైజ్డ్ వెపన్ సిస్టమ్‌తో అనుసంధానం చేసే సౌకర్యం ఉండటం వల్ల ఎంత ఒత్తిడిలోనైనా లక్ష్యాలను కచ్చితంగా ఛేదించగలదు.

# హిమంత శర్మ దేశంలోనే 'అత్యంత అవినీతి సిఎం'

మొదటి తరువాయి

భూమిని దోచుకుని కార్పోరేట్లకు దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మొత్తం 98,400 బిగాల భూమిని ముగ్గురు కార్పోరేట్లకు దోచిపెట్టారని అన్నారు. భారత్‌లోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ అని, ఆయన కుటుంబం కూడా అవినీతిలో నెం.1 అని అన్నారు. వారి అవినీతికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అవినీతి ఆరోపణల కారణంగానే హిమంత ప్రధాని మోడీ నియంత్రణలో ఉన్నారని, సిండికేట్ల ద్వారా ఆయన అస్సాంలో పాలన చేస్తున్నారని అన్నారు. ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ రాష్ట్రానికి, ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోగా కాంగ్రెస్ పార్టీ ఆయన మృతికి న్యాయం చేకూరుస్తుందని హామీ ఇచ్చారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(ఎ)ని పూర్తిగా అమలు చేస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. కార్బీ ఆంగ్లాంగ్, ఆరవ షెడ్యూల్ పరిధిలోని అన్ని ప్రాంతాల పాలన గువహటి లేదా ఢిల్లీ నుండి కాకుండా స్థానిక ప్రజల చేతుల్లోనే ఉంటుందని అన్నారు

# సన్‌రైజర్స్ పవర్ పంచ్

మొదటి తరువాయి

భారీస్కోర్ చేసింది. అనంతరం కోల్‌కతా నైట్‌రైడర్స్ పవర్‌ప్లే 6ఓవర్లు ముగిసేసరికి 74 పరుగులు చేసి గెలుపుపై ఆశలు రేపినా.. ఆ తర్వాత సన్‌రైజర్స్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో 161 పరుగులకే కుప్పకూలింది. కోల్‌కతా బ్యాటర్లు రఘువంశీ(52), రింకు సింగ్(35), అలెన్(28) మాత్రమే రాణించగా.. కెప్టెన్ రహానే(8), గ్రీన్(2), అనుకుల్ రారు(2)కి తోడు లోయర్ ఆర్డర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. సన్‌రైజర్స్ బౌలర్లు ఉనాద్కట్‌కు మూడు, ఈషన్ మలింగ, నితీశ్‌కుమార్ రెడ్డికి రెండేసి వికెట్లు దక్కాయి.

అంతకుముందు సన్‌రైజర్స్ పవర్ ప్లే 6 ఓవర్లు ముగిసేసరికి సన్‌రైజర్స్ జట్టు వికెట్ నష్టానికి 84పరుగులు చేయగా.. ఆ తర్వాత కోల్‌కతా ఓపెనర్లు అభిషేక్ శర్మ (21 బంతుల్లో 48; 4 ఫోర్లు, 4 సిక్సర్లు), ట్రెవిస్ హెడ్ (21 బంతుల్లో 46; 6 ఫోర్లు, 3 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఆ తర్వాత ఇషాన్ కిషన్ (14) అదే జోరును కొనసాగించే క్రమంలో ఔటయ్యాడు. అనికేత్ వర్మ ఒక్క పరుగుకే ఔటై నిరాశపరిచాడు. ఆ తర్వాత క్లాసెన్(52; 35బంతుల్లో 4ఫోర్లు, సిక్సర్)కి తోడు నితీశ్ కుమార్ రెడ్డి (39) బ్యాటింగ్‌లో రాణించారు. దీంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 226పరుగులు చేసింది. కోల్‌కతా బౌలర్లు ముజరబ్బానికి నాలుగు, వైభవ్ అరోరాకు రెండు, కార్తీక్ త్యాగీ, అనుకుల్ రారుకు ఒక్కో వికెట్ దక్కాయి.

**స్కోర్‌బోర్డు...**

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: హెడ్ (సి)గ్రీన్ (బి)కార్తీక్ త్యాగి 46, అభిషేక్ శర్మ (సి)వరుణ్ చక్రవర్తి (బి)ముజరబ్బాని 48, ఇషాన్ కిషన్ (సి)రింకు సింగ్ (బి)ముజరబ్బాని 14, క్లాసెన్ (సి)రమణ్‌దీప్ సింగ్ (బి)ముజరబ్బాని 52, అనికేత్ వర్మ (సి)రింకు సింగ్ (బి)అనుకుల్ రారు 1, నితీశ్ కుమార్ రెడ్డి (సి)వరుణ్ చక్రవర్తి (బి)వైభవ్ అరోరా 39, సలీల్ అరోరా (బి)వైభవ్ అరోరా 0, హర్ష్ దూబే (నాటౌట్) 9, శివాంగ్ కుమార్ (సి)రహానే (బి)ముజరబ్బాని 4, అదనం 13. (20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 226పరుగులు)

వికెట్ల పతనం: 1/82, 2/111, 3/112, 4/118, 5/200, 6/222, 8/226

బౌలింగ్: వైభవ్ అరోరా 4-0-47-2, ముజరబ్బాని 4-0-41-4, నరైన్ 4-0-39-0, వరణ్ చక్రవర్తి 2-0-31-0, కార్తీక్ త్యాగి 4-0-48-1, అనుకుల్ రారు 2-0-12-1.

# అమరావతికి ఆమోదముద్ర

మొదటి తరువాయి

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ చైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా ఎపి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. 'ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు'కు రాజ్యసభ ఆమోదం తెలిపింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందగా, ఇప్పటికే లోక్‌సభలోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించిన విషయం తెలిసిందే. దీంతో పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అధికారికంగా చట్టబద్ధత పొందనుంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు.

ముఖ్యంగా రాజధాని విషయంలో ఉన్న అనిశ్చితి తొలగిపోవడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

రాజ్యసభలో ఈ బిల్లుపై జరిగిన చర్చ అనంతరం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సమాధానం ఇచ్చారు. ఏపీ రాజధాని అంశంపై ఉన్న అస్పష్టత పూర్తిగా తొలగిపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధప్రదేశ్ ప్రజలకు శుభాభినందనలు తెలిపారు. ఇక, రాజ్యసభ విజిటర్స్ గ్యాలరీలో ఈ చర్చను వీక్షించిన ఏపీ మంత్రి నారా లోకేష్, ఇతర ఎంపీలు బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఆనందాన్ని పంచుకున్నారు. 'జై అమరావతి' నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.



కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కౌగిలించుకుని, బిల్లు పై ఆయన చక్కగా మాట్లాడారని అభినందించారు. మొత్తంగా, అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ, రాజ్యసభలు ఏకగ్రీవంగా ఆమోదించడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఎంసీ, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, బీఆర్ఎస్, జేడీ(యూ), శివసేన మద్దతు ఇచ్చాయి. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. 17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి మంత్రి నారా లోకేశ్‌తోపాటు కూటమి ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లు పాస్ కావడంతో రాజధాని అమరావతిలో సంబరాలు మిన్నంటాయి. మోకాళ్ళపై నిలబడి పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రాజధాని ప్రాంత రైతులు పాలాభిషేకం చేశారు. దాంతో ఆ ప్రాంతంలోని ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసిన రాజధాని అమరావతి బిల్లును ఇటీవల కేంద్రానికి పంపారు. ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందడంతో.. రాజ్యసభకు పంపారు. ఈ బిల్లుపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. అనంతరం ఈ బిల్లు ఆమోదం పొందింది. ఉభయ సభలు ఆమోదం పొందడంతో.. ఈ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం కోసం రాష్ట్రపతి భవన్‌కు పంపనున్నారు.


## కాళేశ్వరం పేరుతో
# ప్రజాధనం లూటీ

మొదటి తరువాయి

ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారని కిషన్‌రెడ్డి అన్నారు.

## కాళేశ్వర జలాలు చూపిస్తం..
# వచ్చే దమ్ముందా!

మొదటి తరువాయి



మరచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనం. బీజేపీ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ రహదారులు, ప్రాజెక్టులకు మీ సొంత పైసలు ఖర్చు పెడు తున్నారా? ఆ నోట్లను దుబాయ్‌లో ముద్రిస్తు న్నారా? లేక మీ జేబుల్లో నుంచి ఖర్చు చేస్తున్నా రా? కాళేశ్వరం వల్ల ఉపయోగం లేదని గొంతు చించుకున్న కిషన్‌రెడ్డీ.. గతంలో మీ ప్రభుత్వ పెద్దలే నితిన్‌గడరీ నుంచి సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ వరకు కాళేశ్వరంపై కురిపించిన ప్రశంసలు అబద్ధం అంటారా? అవివేకం అంటారా? తాజా పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా (చాప్టర్ 8) రిపోర్ట్ ప్రకారం.. '2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం, 2023 నాటికి 2.2 కోట్ల ఎకరాలకు పెరిగింది. దీనికి ప్రధాన కారణం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ పథకాలే'నని కుండబద్దలు కొట్టింది. ఇది మీ కండ్లకు కనిపించడం లేదా? సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిందే చెవుల్లోకి వెళ్తుందా?' అని నిలదీశారు. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ తెలంగాణ గొంతు కోసేలా కిషన్‌రెడ్డి మా ట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. రాజ్యస భలో కిషన్‌రెడ్డి పచ్చి అబద్ధాలు, చరిత్ర వక్రీకర ణలతో వికృతత్వాన్ని బయట పెట్టుకున్నారని మం డిప డ్డారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయిన కిషన్‌రెడ్డి నేడు మరోసారి ద్రోహానికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# ఢిల్లీలో దోస్తీ..రాష్ట్రంలో కుస్తీ!..

మొదటి తరువాయి


ఎన్నికల్లో మునుపటి కన్నా సీట్లు తగ్గి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేని స్థాయికి బీజేపీ చేరుకుంది. అయితే లోక్‌సభ ఎన్నికల్లో కూటమి పార్టీలు చూపిన ఐక్యత రాష్ట్రాల విషయానికొచ్చే సరికి పలచబడింది. రాష్ట్రంలో ఎవరి ప్రయోజనాలు వారికి ఉండటంతో కూటమి పార్టీల మధ్య సమన్వయం కొరవడింది. రానురాను కేంద్రంలో దోస్తీ, రాష్ట్రంలో కుస్తీ తరహాలో ఇండియా కూటమి రాజకీయాలు మారాయి. దేశ వ్యాప్తంగా బలహీన పడిన జాతీయ పార్టీ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి పేరుతో బలం పుంజుకోవాలని ప్రయత్నించినా ఆయా రాష్ట్రాల్లోని ప్రాంతీయ, ఇతర పార్టీలు దానికి ఆ అవకాశం ఇవ్వలేదు. కాంగ్రెస్ ఒంటెద్దు పోకడలూ కూటమికి బీటలు వారుస్తున్నాయి.

కాంగ్రెస్‌కు ఊతమెందుకు ఇస్తాం: మమత

ప్రస్తుతం బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సంగతి తీసుకుంటే కూటమిలో భాగస్వాములైనప్పటికీ మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ, కాంగ్రెస్ విడివిడిగానే పోటీ చేస్తున్నాయి. ఇక్కడ ఇండియా కూటమికి సంబంధించి ఎలాంటి పొత్తు లేదు. బెంగాల్‌లో కాంగ్రెస్‌కు ఏమాత్రం పట్టులేదని, అలాంటి పార్టీ కోసం తమ బలాన్ని ఎందుకు ఉపయోగిస్తామని మమత ప్రశ్నిస్తూ, ఈ ఎన్నికల్లో తాము సొంతంగానే పోటీ చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో టీఎంసీ, కాంగ్రెస్-వామపక్ష, బీజేపీల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది.

# యుద్ధాన్ని ఆపేది లేదు..

**అమెరికాకు అవమానం తప్పదు.. తేల్చిచెప్పిన ఇరాన్**



**న్యూఢిల్లీ**

అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఇరాన్ భారీ హెచ్చరిక జారీ చేసింది. ఎట్టి పరిస్థితుల్లో యుద్ధాన్ని ఆపేది లేదని స్పష్టం చేసింది. అమెరికా బెదిరింపులకు లొంగబోమని తెలిపింది. యుద్ధం ముగింపుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రకరకాల ప్రకటనలు చేస్తున్న వేళ ఇరాన్ చేసిన ప్రకటన సంచలనం సృష్టిస్తోంది. ఈ మేరకు ఇండియాలోని ఇరాన్ ఎంబసీ తన సోషల్ మీడియా వేదికగా ఈ ప్రకటన చేసింది.'మేం అమెరికా బాంబుల కారణంగా రాతియుగంలోకి వెళ్లడం లేదు. మాకు 7,000 ఏళ్ల నాగరిక చరిత్ర ఉంది. చరిత్రకు ఈ విషయం తెలుసు. అమాయకులైన పిల్లల్ని చంపి, అమానవీయ నేరాలు చేస్తున్న మీరు రాతియుగాన్ని ఆధునిక ప్రపంచంలోకి తెచ్చారు అనేది స్పష్టం" అని తన ట్వీట్‌లో పేర్కొంది. ఇరాన్‌తో యుద్ధంపై బుధవారం రాత్రి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. తాము ఇరాన్‌పై చేస్తున్న యుద్ధం కారణంగా ఆ దేశం రాతియుగంలోకి వెళుతుందన్నారు. ఇరాన్ సైన్యం, నేవీ పూర్తిగా బలహీనపడిపోయాయని చెప్పారు. యుద్ధాన్ని రెండు, మూడు వారాల్లో ముగిస్తామన్నారు. అయితే, ఇరాన్ మిలిటరీ మాత్రం ట్రంప్ ప్రకటనకు ధీటుగా స్పందించింది. అమెరికాకు తీవ్ర అవమానం జరిగే వరకు యుద్ధాన్ని వదలేది లేదని, అమెరికా పశ్చాత్తాప పడి, లొంగిపోయే వరకు తమ దాడులు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఇరాన్ మిలిటరీకి నష్టం జరిగిందన్న అమెరికా ఆరోపణల్ని కూడా ఆ దేశం ఖండించింది. అమెరికా తమను తక్కువగా అంచనా వేసిందని అభిప్రాయపడింది. ఇరాన్ సైనిక ప్రతినిధి ఒకరు ఈ వ్యాఖ్యలు చేశారు. తమ దేశం దగ్గరున్న సైనిక శక్తి, మిస్సైళ్ల తయారీ గురించి అమెరికా ఇంటెలిజెన్స్‌కు సరిగ్గా తెలియదన్నారు. లాంగ్ రేంజ్ అటాక్ మిస్సైల్స్ డ్రోన్లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్, స్పెషలైజ్డ్ ఎక్విప్‌మెంట్ వంటివి తమ దేశం దగ్గరున్నాయని ఇరాన్ ప్రతినిధి మీడియాతో తెలిపారు.

RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక

# కాంగ్రెస్ ప్రభుత్వంతో రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం....

- గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి....





**ఆమనగల్లు,ఏప్రిల్02(నేటి దర్శిని ప్రతినిధి):** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి ప్రతి రైతుకు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని బంగాళాఖాతంలో కలిపామని, ప్రతి రైతుకు భద్రత కల్పించేలా" భూభారతిని"అమల్లోకి తెచ్చామని,అందులో భాగంగా ఆమనగల్లు మండలంలో సమీకృత భూభారతి పైలెట్ ప్రాజెక్టుకు ఎంపికైందని రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు విఠాయిపల్లి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి సమీకృత భూభారతి పోర్టల్ ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం ప్రతి మునిసిపాలిటీలో, ప్రతి గ్రామంలో, గ్రామ సభలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి మనిషికి ఆధార్ నెంబర్ లాగా భూమి కలిగిన ప్రతి రైతుకు సర్వేనెంబర్ కు భోదార్ నెంబర్ కేటాయిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేశామన్నారు.10572 గ్రామాలకు వీఆర్ఏలను నియమించినట్లు సర్వే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంతో రెండు దశలలో సుమారు 6000 లైసెన్సు సర్వేయర్లను నియమించినట్లు తెలిపారు. భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్లు జరిగే సమయంలోనే ఆ సర్వే నెంబర్ కు సంబంధించిన సరిహద్దులు ఉంటాయని, ప్రతి రైతుకు భూభారతి భరోసా లాంటిదని ఆయన అన్నారు. వీలైనంత త్వరగా సాదా బైనామాలకు పరిష్కారం, రాష్ట్రంలో ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్, విభాగాలు ఒకే గొడుగు కిందకు తెస్తూ రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను 45 రోజులపాటు పరిశీలించిన తర్వాత అవసరమైన మార్పులు, చేర్పులతో, జిల్లాకు ఒక మండలంలో ప్రవేశ పెడతామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అలాగే ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గృహ నిర్మాణ శాఖామంత్రి శ్రీనివాస్ రెడ్డిని మరో 3,500 ఇండ్లను కేటాయించాలని కోరారు. ఆమనగల్లు పట్టణ కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు సహకరించాలని మంత్రిని స్థానిక ఎమ్మెల్యే వారిని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సెక్రెటరీ లోకేష్,జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి,ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి, విద్యాశాఖ అధికారి సుచేంధర్ రావు, మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్,మార్కెట్ చైర్మన్ యాట గీత, తహసిల్దార్ ఖాద్రి, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆమనగల్ మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు తెలగమల్ల జగన్,మానయ్య, కృష్ణా నాయక్10వ వార్డ్ కౌన్సిలర్ కోగురి అనిత శ్రీనివాస్ రెడ్డి, మెకానిక్ బాబా,పట్టణ ప్రముఖులు,వివిధ పార్టీల నాయకులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# అయ్యావారిగూడ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**యాచారం, ఏప్రిల్ 2,(నేటిదర్శిని):** మండల పరిధిలోని అయ్యావారిగూడ గ్రామ సర్పంచ్ నక్క అలివేలు వెంకటేష్ యాదవ్ అధ్యక్షతన ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ప్రత్యేక అధికారిగా ఇరిగేషన్ ఏఈ హైందవి హాజరయ్యారు.అనంతరం ఏఈ, సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సభవత్ కిషన్, వార్డ్ మెంబర్లు, బానవత్ విజయ, కొప్పు మహేష్, మండలి మంజుల, వలవోజు మహేష్ , నక్క కలమ్మ, అంజలి, గోపాల్, కార్యదర్శి సునీల్ కుమార్ , వీబీకె, అంగన్వాడి టీచర్, ఆశాలు,గ్రామ పెద్దలు,యూత్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి....



**ఆమనగల్లు,ఏప్రిల్02(నేటి దర్శిని ప్రతినిధి):** గురువారం కల్వకుర్తి నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పలు వివాహాది శుభ కార్యక్రమాలలో పాల్గొన్నారు. మొదటగా కడ్తాల్ మండలం పల్లెచేలుక తండా సీనియర్ నాయకులు శ్రీను నాయక్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం ఆమనగల్ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన సిరిగిల్ల రామచంద్రయ్య గారి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు నిండు నూరేళ్లు ఆనందంగా, సుఖసంతోషాలతో, జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రామ్నుంతల మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, కోట్ర మాజీ ఎంపీటీసీ రాములు, దీప్లా నాయక్, మోతిలాల్, గోపాల్, రమేష్,వీరితోపాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా హన్వాడ మండల కేంద్రంలో గ్రామసభ నిర్వహణ





- జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ పాల్గొన్నారు

**మిడ్జిల్, ఏప్రిల్ 02, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలోని గురువారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ హాజరై గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజా భద్రత, నేర నియంత్రణ మరియు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో నేరాల నివారణకు సీసీ కెమెరాల ఏర్పాటు కీలకమని పేర్కొంటూ, గ్రామ ప్రవేశ ద్వారాలు, ప్రధాన రహదారులు మరియు ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, రేస్ డ్రైవింగ్, ఓవర్ లోడ్, రాంగ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను నివారించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్) ప్రమాదకరమని హెచ్చరిస్తూ, డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడటంలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత మాదకద్రవ్యాలు మరియు మద్యపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ నరసింహ, స్థానిక ఎంఆర్వో కిష్టయ్య నాయక్, హన్వాడ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, డిప్యూటీ ఎంఆర్వో వెంకటేశ్వర్లు, హన్వాడ గ్రామ సర్పంచ్ సుధాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్, , గ్రామ కార్యదర్శి, పాలక వర్గ సభ్యులు మరియు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 108 ఆఫీస్ లో ఘనంగా ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్ డే




**ఎల్.బి.నగర్,ఏప్రిల్02 (నేటి దర్శిని):** ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్ డే పురస్కరించుకొని ఎల్. బి. నగర్ 108 ఆఫీస్ లో కేక్ కట్టింగ్ చేసి వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమం లో రంగారెడ్డి పి.ఎం. జాన్ షాహిద్, ఈ.ఎం.ఐ. రాజబాబు, ఈ.ఎం.టి.లు సురేష్, సత్యం, జానీ పాషా, పైలట్స్ సురేష్, మోహన్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రాంగణ సుందరీకరణకు సర్వం సిద్ధం: ఏప్రిల్ 14 లోపు ప్రహరీ పునర్నిర్మాణం

- 25 ఫీట్ల రేడియస్‌లో ప్రహరీ గోడ పునర్నిర్మాణం
- ఏప్రిల్ 14 జయంతి వేడుకల లోపు పనులు పూర్తి
- అధికారులు మరియు దళిత సంఘాల సమన్వయ సమావేశంలో నిర్ణయం






**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 02 (నేటి దర్శిని):** స్థానిక కొండమల్లేపల్లి ప్రధాన కూడలిలో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న ప్రహరీ గోడ పునర్నిర్మాణం మరియు ప్రాంగణ సుందరీకరణ పనులను త్వరితగతిన చేపట్టాలని అధికారుల సమన్వయ సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది. బుధవారం సాయంత్రం స్థానిక తహసీల్దార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘాలు, దళిత మరియు విద్యార్థి సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశంలో విగ్రహ రక్షణ, సుందరీకరణపై సుదీర్ఘంగా చర్చించారు. రాబోయే ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, విగ్రహం చుట్టూ 25 ఫీట్ల రేడియస్‌లో ప్రహరీ గోడను పునర్నిర్మించాలని అన్ని సంఘాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఈ సమావేశంలో పాల్గొన్న కొండమల్లేపల్లి మండల ఎంఆర్ఓ, సీఐ, ఎస్సై మరియు ఎన్‌హెచ్ఏఐ (NHAI) డీఈ స్పందిస్తూ, వెంటనే పనులు ప్రారంభించి నిర్ణీత గడువులోగా అంటే ఏప్రిల్ 14 లోపు ప్రహరీ గోడను పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గోడ నిర్మాణంతో పాటు ప్రాంగణంలో పచ్చటి గడ్డి (లాన్) పెంచడం, ఆకర్షణీయమైన లైటింగ్ ఏర్పాటు చేయడం ద్వారా విగ్రహ పరిసరాలను పర్యాటక శోభతో తీర్చిదిద్దుతామని అధికారులు వెల్లడించారు. ఈ సమన్వయ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏదుల ఎల్లయ్య మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం కొండమల్లేపల్లి అధ్యక్షులు అందుకుల చెన్నకేశవులు, ఉపాధ్యక్షులు అందుల అనిల్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాదెపాకు జగదీష్, వీజుఖీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పులికంటి భాస్కర్ , మాల మహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు యేకుల సురేష్ పాల్గొన్నారు. వీరితో పాటు పోతెం సహదేవులు, శ్రీను, ఎర్ర యాదగిరి, ప్రశాంత్, గుణశేఖర్, వాసు, సమతా సైనిక్ దళ్ ప్రతినిధులు ప్రసాద్, హరి, సతీష్, గ్యార యాదగిరి తదితరులు పాల్గొని విగ్రహ సుందరీకరణకు తమ మద్దతును ప్రకటించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకం: కలెక్టర్



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 2 (నేటి దర్శిని బ్యూరో):** సామాజిక సమానత్వం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి బి సి డి ఓ పుష్పలత, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొని పాపన్న సేవలను స్మరించుకున్నారు.

# చండూరులో ఘనంగా వార్డు సభలు ప్రజా సమస్యలపై నేరుగా స్పందించిన అధికారులు



**చండూరు, ఏప్రిల్ 02 (నేటి దర్శిని):**
చండూరు మున్సిపాలిటీలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ)"లో భాగంగా వార్డు సభలు గురువారం విజయవంతంగా నిర్వహించబడ్డాయి. శీలా అనసూయ శంకర్ రావ్ గార్డెన్స్ మరియు అంగడిపేట వార్డ్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ సమావేశాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అటవీ, విద్యుత్, వ్యవసాయ, రెవిన్యూ, పోలీస్, సామాజిక సంక్షేమ, ఆరోగ్య మరియు విద్య శాఖల ప్రతినిధులు కూడా సభలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రజల సమస్యలను నేరుగా వినడం, అభివృద్ధి కార్యక్రమాల్లో పారదర్శకతను పెంపొందించడం ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజ్, రోడ్లు, వీధి దీపాలు, పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు, పన్నుల చెల్లింపుపై అవగాహన వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ లింగ సమానత్వం ప్రాముఖ్యతను వివరించి, చిన్నప్పటి నుంచే పిల్లల్లో ఆ భావన పెంపొందించాలని సూచించారు. చైర్మన్ కోడి శ్రీనివాసులు పట్టణాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, పందుల సమస్యను పూర్తిగా నిర్మూలిస్తామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల అమలుపై వివరించారు. సీఐ ఆదిరెడ్డి యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, మైనర్లు వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. అటవీ శాఖ అధికారులు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించగా, చేనేత జౌళి శాఖ అధికారులు 120 మంది కార్మికులకు రూ.98 లక్షల రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. సోషల్ వెల్ఫేర్ అధికారులు విద్యార్థుల కోసం ఉన్న వసతి, విద్యా సదుపాయాలపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేయగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రజల సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కంకర క్రషర్ వల్ల పంటలకు నష్టం

- 300 ఎకరాల వ్యవసాయానికి ముప్పు
- సిరి మెటల్ ప్రొడక్ట్స్‌పై రైతుల ఆగ్రహం



**భువనగిరి, ఏప్రిల్02 (నేటి దర్శిని):**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో ఉన్న "సిరి మెటల్ ప్రొడక్ట్స్" కంకర క్రషర్ కారణంగా చుట్టుపక్కల 300 ఎకరాల వ్యవసాయ భూములు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కంకర క్రషర్‌ను తక్షణం నిలిపివేయాలని ప్రజా పోరాట సమితి (పిఆర్పిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి డిమాండ్ చేశారు.

**వ్యవసాయ భూములపై దుమ్ము ధూళి ప్రభావం**
కంకర క్రషర్ నుంచి వెలువడుతున్న దుమ్ము ధూళి కారణంగా సుమారు 50 వ్యవసాయ కమతాలు పనికిరాకుండా మారుతున్నాయని రైతులు తెలిపారు. పంటలు నాశనం అవుతుండటంతో పాటు భూముల సారవంతత తగ్గిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**రైతుల సమావేశంలో ఆవేదన వెల్లగక్కిన బాధితులు**
కంకర క్రషర్ ప్రభావిత ప్రాంత రైతులతో నిర్వహించిన సమావేశంలో రైతులు తమ సమస్యలను వివరించారు. దయ్యాల మల్లయ్య, బల్గూరి నరసింహ, బల్గూరి వెంకటేశం, కూనూరు యాదయ్య గౌడ్ తదితరులు తమ పంటలు దెబ్బతింటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పోరాటానికి సిద్ధం -అధికారుల జోక్యం కోరిన పిఆర్పిఎస్**
ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, కంకర క్రషర్‌ను నిలిపివేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని నూనె వెంకట్ స్వామి హెచ్చరించారు. మైనింగ్ శాఖ మరియు జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు బాధిత రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలపై నివేదికలు సమర్పించిన అధికార యంత్రాంగం




మున్ననూర్ గ్రామం



చిల్వేర్ గ్రామపంచాయతీ



మిడ్జిల్ గ్రామపంచాయతీ



వాడియాల గ్రామపంచాయతీ

**మిడ్జిల్ ,ఏప్రిల్ 02, (నేటి దర్శిని ప్రతినిధి):**
తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మిడ్జిల్ మండలంలోని మిడ్జిల్, వాడియాల మున్ననూరు, చిల్వేర్, తదితర పంచాయతీలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, అధికారులు కలిసి తెలంగాణ గీతాన్ని ఆలపించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేస్తూ తెలంగాణ గీతం ద్వారా ఐక్యతను చాటారు. పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు నివేదికలను సమర్పించారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరుతూ, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అనేక సంక్షేమ పథకాలు



**తిరుమలగిరి సాగర్, ఏప్రిల్02 (నేటి దర్శిని ):**
మండలంలోని నాయకుని తండా లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక భాగంగా గ్రామ సర్పంచ్ మేరావత్ పూల బిచ్యాలు నాయక్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేరావత్ మునినాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ పాలన వచ్చి రెండు సం"రాల 3నెలలు అయిందనిన్నారు. ఈ పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేస్తూ, నాయకుని తండా లో 2కోట్ల వ్యయం తో కరెంట్ సబ్ స్టేషన్,20 లక్షల వ్యయం తో గ్రామ పంచాయితీ భవనం, 10లక్షల వ్యయం తో ఇందిరా శక్తి మహిళ భవనం, 10లక్షల వ్యయం తో సీసీ రోడ్డు, గృహజ్యోతి పథకం క్రింద 82 మందికి జీరో బిల్లు, ఇందిరమ్మ ఇల్లు పథకం క్రింద 45 మందికి మంజూరు చేసి, 2024-26 సం"లో కళ్యాణ లక్ష్మి పథకం క్రింద 16మంది, నూతన రేషన్ కార్డు పథకం క్రింద 107 కుటుంబాలు లబ్ది పొందారనిన్నారు. అదేవిధంగా అనేక సంక్షేమ పథకాలు సన్న బియ్యం, 2లక్షల రైతు రుణ మాఫీ, సన్నరకం వడ్ల బోనస్, చేయూత పెన్షన్, 500/-గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా పథకాలకు లబ్దిపొందుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మోతిలాల్, గ్రామ నాయకులు నాగేందర్ నాయక్, హతిరాం నాయక్, బాలు నాయక్,నోడల్ అధికారి బాలాజీ నాయక్,గ్రామ కార్యదర్శి నాగేశ్వర్ రావు,విలేజ్ పోలీస్ అధికారి రవికుమార్, కొండల్, ప్రధానోధ్యాయులు పెరిక అంజి బాబు,వార్డ్ మెంబెర్ రంగసాయి, సక్రు నాయక్,దత్త, మౌనిక,అంగన్ వాడి టీచర్ కనకతార, విజయ, ఆయాలు బురి, శ్రీదేవి, బుజ్జమ్మ,మరియు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా లే అవుట్ ప్లాట్స్ ఏర్పాటు చేయరాదు



**(నేటి దర్శిని )కోరుట్ల ఏప్రిల్ 2:**
మెట్ పల్లి మున్సిపాలిటీ ప రిధిలో 1162 సర్వేనెంబర్ లో అనధికారికంగా ప్లాట్లు ఏర్పాటు చేసిన లే- అవుట్ లో హద్దురాళ్ళు మరియు ఖనీలను మున్సిపల్ సిబ్బం దిచే తొలగించడం జరిగిన ది.అనంతరం మున్సిపల్ కమిషనర్ స్పందన మాట్లా డుతూ మెట్ పల్లి మున్సి పల్ పరిధిలో అనుమతి లే కుండా ఎలాంటి లే- అవుట్ కానీ ప్లాట్స్ కానీ ఏర్పాటు చేయరాదని పట్టణ ప్రజల కు తెలిపినారు. అలాగే అ నుమతి లేకుండా ఏర్పాటు చేసిన లే - అవుట్ యందు ప్లాట్ కొనుగోలు చేసిన యె డల మున్సిపాలిటీ నుండి నిర్మాణ అనుమతులు ల భించవని మరియు ఎలాం టి మౌలిక సదుపాయాలు క ల్పించబడవని, పట్టణ ప్ర జలు ఈ విషయం గమ నిం చి మున్సిపల్ ద్వారా అను మతి పొందిన లే- అ వుట్ యందు మాత్రమే ప్లాటు కొ నుగోలు చేయగలరని తెలి యజేసినారు.ఈ కార్యక్ర మంలో టి.పి.ఓ రాజేంద్ర ప్రసాద్, టి పి బి ఓ లు య మున,రాజేష్ ,టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణం లో వార్డు సభల నిర్వహణ



**కోరుట్ల ఏప్రిల్ 2:(నేటి దర్శిని ):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన 99 రో జుల కార్యచరణ "ప్రజా పా లన - ప్రగతి ప్రణాళిక" కా ర్యక్రమంలో భాగంగా గురు వారం మెట్ పల్లి పట్టణం లోని 26 వార్డులలో వార్డు సభలు నిర్వహించడం జరి గినది.వార్డ్ సభ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కొరకు వార్డు సభ నిర్వహించడం జరిగిన ది. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, 26 వార్డు లకు సంబంధిం చిన వార్డ్ సభలలో సంబం ధిత వార్డు కౌన్సిలర్ లు మ రియు సంబంధిత వార్డు ఆ ఫీసర్ లతో పాటుగా, ఎల క్ట్రిసిటీ డిపార్ట్మెంట్, ఆరోగ్య శాఖ, పుర ప్రముఖులు, మ హిళా సంఘ సభ్యులు,యు వకులు మరియు ఆఫీస్ సి బ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్ర పాల్గొన్న బిజెపిరాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి





**మిడ్జిల్, ఏప్రిల్0 2, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** జడ్చర్ల పట్టణ ప్రజలతో కలిసి శోభాయాత్ర లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి.జడ్చర్ల పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర కన్నులపండుగగా జరిగింది.పట్టణ ప్రజలతో కలిసి శోభాయాత్ర లో బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు, జిల్లా నాయకులు, బిజెపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

- అధికారులతో సమీక్షా సమావేశంలో నియోజకవర్గ తాగునీటి సరఫరాపై కీలక ఆదేశాలు
- పైప్‌లైన్‌లు, మోటార్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం
- ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం



**దేవరకొండ, ఏప్రిల్ 02 ( నేటి దర్శిని):** ఎండలు తీవ్రమవుతున్న వేసవి కాలంలో నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలోనూ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదని, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశించారు. గురువారం దేవరకొండ పట్టణంలోని తన నివాసంలో (వ్యవసాయ మార్కెట్ యార్డ్) ఆర్.డబ్ల్యూ.ఎస్ (Rural Water Supply) అధికారులతో కలిసి తాగునీటి సరఫరా, నిర్వహణ మరియు మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేసవి దృష్ట్యా నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లోని పైప్‌లైన్‌లు దెబ్బతిన్న చోట లేదా లీకేజీలు ఉన్న చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలని, మోటార్ల సమస్యలు వంటి సాంకేతిక లోపాలను కూడా తక్షణమే గుర్తించి పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. "ప్రజలు తాగునీటి కోసం మైళ్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి రాకూడదు. ప్రతి గడపకూ మిషన్ భగీరథ నీరు అందేలా చూడటం అధికారుల బాధ్యత" అని ఆయన స్పష్టం చేశారు. దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామంలోనూ తాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతున్నదో లేదో అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు. ఏదైనా గ్రామంలో నీటి సమస్య తలెత్తితే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు ఇబ్బంది కలిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రత్యేకించి వేసవి కాలం ముగిసే వరకు ఆర్.డబ్ల్యూ.ఎస్ విభాగం ప్రత్యేక శ్రద్ధ వహించి, నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ డీఈ (ఇజు) నాగేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, దేవరకొండ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ పాల్గొన్నారు. వీరితో పాటు ఏఈలు యువరాజ్, ధనంజయ్, మాల్యాద్రి, శేఖర్, హుస్సేన్, వెంకటేష్, సాయి వివేక్, లింగం, శ్రీలేఖ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 5వ వార్డ్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో హెల్త్ క్యాంప్....



**ఆమనగల్లు,ఏప్రిల్02(నేటి దర్శిని ప్రతినిధి):** ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నవ చైతన్య కాలనీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన ప్రజా పరిపాలన.. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం హెల్త్ క్యాంపును ప్రముఖ సంఘ సేవకులు 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ ఈ హెల్త్ క్యాంపును ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మహిమూనా, ఏఎన్ఎం నీరజ కుమారి, భారతి, ఆశ వర్కర్లు చంద్రకళ,వసంత, సంధ్య ,బిబి,విజయ, నయిమా ,సల్మా, వార్డు నాయకులు జంతుక కిరణ్,శ్రీను నాయక్, శేఖర్,రాములు, ఈదయ్య, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటిజం అవగాహన దినోత్సవం నిర్వహణ

- గ్లోబల్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ వ్యవస్థాపకులు డాక్టర్ తరిగొప్పుల రాజు




**కొత్తపేట, ఏప్రిల్02 (నేటి దర్శిని):** ఆటిజం అవగాహన దినోత్సవం, అవగాహన, అంగీకారం మరియు సమ్మిళితత్వం యొక్క ప్రాముఖ్యతను మనకు గుర్తుచేసే రోజు. గ్లోబల్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ వ్యవస్థాపకులు డాక్టర్ తరిగొప్పుల రాజు ఫిజియోథెరపిస్ట్, మౌనిక సైకాలజిస్ట్ ఆటిజం అవగాహన దినోత్సవం గురించి ఇలా అన్నారు. ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అనేది ఒక నాడీ సంబంధిత రుగ్మత. ఇది వ్యక్తులు ప్రపంచాన్ని గ్రహించే విధానాన్ని మరియు ఇతరులతో సంభాషించే తీరును ప్రభావితం చేస్తుంది. ఇది వ్యక్తి నుండి వ్యక్తికి చాలా తేడాగా ఉంటుంది కాబట్టి దీనిని స్పెక్ట్రమ్ అని పిలుస్తారు. కొంతమంది వ్యక్తులకు రోజువారీ జీవితంలో మద్దతు అవసరం కావచ్చు, మరికొందరు స్వతంత్రంగా జీవిస్తూ తాము ఎంచుకున్న రంగాలలో రాణిస్తారు. ఆటిజం ఉన్న వ్యక్తులకు తరచుగా ప్రత్యేకమైన బలాలు ఉంటాయి. వారు ఇతరులు గమనించని వివరాలను గుర్తించవచ్చు, సృజనాత్మకంగా ఆలోచించవచ్చు లేదా గాఢమైన ఏకాగ్రత మరియు అంకితభావం కలిగి ఉండవచ్చు. అయితే, వారు సంభాషణ మరియు సామాజిక పరస్పర చర్యలో సవాళ్లను కూడా ఎదుర్కోవచ్చు. వారు ఎదుర్కొనే అతిపెద్ద సవాలు ఆటిజం కాదు---సమాజంలో అవగాహన లోపమే. శబ్దాలు బిగ్గరగా, కాంతి ప్రకాశవంతంగా మరియు సామాజిక నియమాలు గందరగోళంగా అనిపించే ప్రపంచంలో ఉన్నట్లు ఊహించుకోండి. వారికి మన నుండి కావలసింది జాలి కాదు---ఓర్పు, అంగీకారం మరియు మద్దతు. ఒక సమాజంగా, మనం అవగాహన నుండి అంగీకారానికి, మరియు అంగీకారం నుండి సమ్మిళితత్వానికి మారాలి. పాఠశాలలు, కార్యాలయాలు మరియు సమాజాలలో ప్రతిఒక్కరూ విలువైనవారిగా, గౌరవించబడినవారిగా భావించే వాతావరణాలను సృష్టిద్దాం. ఈ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా, మనం గుర్తుంచుకుందాం.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో మారనున్న గ్రామాల రూపురేఖలు : ఎమ్మెల్యే బాలు నాయక్

- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా
- కొండభీమనపల్లి గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్
- గ్రామీణ సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న ఇందిరమ్మ రాజ్యం
- మహిళా సాధికారతకు బాటలు వేస్తున్న ప్రజా ప్రభుత్వం
- దేశానికే ఆదర్శంగా తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళిక
- గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా ప్రజా పాలన
- ఆరు గ్యారంటీల అమలుతో పేదల ఇంట వెలుగులు
- అవినీతి రహిత పారదర్శక పాలన
- పేదల గుండె చప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రజా ప్రభుత్వం
- ఎమ్మెల్యే బాలు నాయక్




**దేవరకొండ, ఏప్రిల్ 02 ( నేటి దర్శిని ప్రతినిధి):** ప్రజల ముంగిటకే పాలనను తీసుకువచ్చి, గ్రామీణ ప్రాంతాల్లో ఏళ్ల తరబడి నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఉద్ఘాటించారు. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా, బుధవారం కొండభీమనపల్లి గ్రామంలో నిర్వహించిన భారీ "గ్రామ సభ"కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి తక్షణ ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం కేవలం అధికారానికే పరిమితం కాకుండా, అత్యంత సేవాభావంతో నిరుపేదల సంక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తోందని కొనియాడారు. "తెలంగాణ రైజింగ్ – – 2047" అనే బృహత్తర లక్ష్యంతో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా, అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆయన వివరించారు. ఈ ప్రగతి ప్రణాళిక ద్వారా పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, ఎక్కడా వివక్షకు తావులేకుండా పారదర్శకమైన పాలనను అందిస్తున్నామని స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పురోగతిని వివరిస్తూ.. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు కల్పించిన ఉచిత బస్సు సౌకర్యం, పేద కుటుంబాలకు భారంగా మారిన గ్యాస్ ధరను తగ్గించి కేవలం ?500లకే సిలిండర్ అందజేయడం, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా వంటి విప్లవాత్మక నిర్ణయాలను అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. వీటితో పాటు ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచి పేదలకు కార్పొరేట్ వైద్యం చేరువ చేశామని, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే ఇందిరమ్మ ఇళ్లు మరియు మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జామున మాధవ రెడ్డి, దేవరకొండ ఆర్డీఓ (RDO) రమణా రెడ్డి, డీఎస్పీ (DSP) శ్రీనివాస్ రావు, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓ (MPDO) పార్వతి, ఏడీఏ (ADA) శ్రీలక్ష్మి, సీఐ (CI) వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీను, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అమరజీవి వేముల లచ్చయ్య మృతి సీపీఐకి తీరని లోటు

- మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు





**చింతపల్లి, ఏప్రిల్ 2 నేటి దర్శిని ప్రతినిధి :** పీకే మల్లేపల్లి గ్రామానికి చెందిన అమరజీవి కామ్రేడ్ వేముల లచ్చయ్య మృతి సీపీఐ పార్టీకి తీరని లోటని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు పేర్కొన్నారు. ఆయన పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.చింతపల్లి మండల కార్యదర్శి పోలే వెంకటయ్య మాట్లాడుతూ, లచ్చయ్య గ్రామంలో సీపీఐ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆదర్శాలను కొనసాగించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల కమిటీ సభ్యులు లచ్చయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు, కార్యవర్గ సభ్యులు వేముల బుచ్చయ్య, షేక్ శంశోద్దిన్, యాచారం శ్రీశైలం, గ్రామ కార్యదర్శి ఐతేపాక సైదులు, సహాయ కార్యదర్శి ఘనిపల్లి జితేంద్ర, మిడిదొడ్డి రామకృష్ణ, ఘనిపల్లి రాములు, పోలే లాలయ్య, ఐతేపాక అబ్బయ్య, జక్కుల లింగం, వేముల దాసు, పోలే కృష్ణయ్య, పోలే నర్సింహ, పోలే రామచంద్రం, ముచర్ల కిష్టయ్య, వడ్డేపల్లి నిక్షమయ్య, జల్ల గోపాల్, వింజమూరి మాధవచారి, నారిమల్ల కిష్టయ్య, పోలే చెన్నయ్య, పోలే చిన్న రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జన్మ దినోత్సవం సందర్భంగా ఘనంగా పూజలు...



సంత బజారులోని హనుమాన్ దేవాలయం....



మార్కండేయ దేవాలయంలోని హనుమాన్ మందిరం....

**ఆమనగల్లు,ఏప్రిల్02(నేటి దర్శిని ప్రతినిధి):** ఆమనగల్లు పట్టణంలో వెలిసినటువంటి పలు హనుమాన్ దేవాలయాలు హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గురువారం ఉదయం 6 గంటల 30 నిమిషాల నుండి సుప్రభాత సేవ,ఆకు పూజ, అభిషేకాలు,ఆలయ పూజారులు మార్కండేయ దేవాలయంలో విజ్ఞే శర్మ, అంగడి బజారులోని ఆంజనేయ స్వామి దేవాలయంలో రామకృష్ణ, వీరి ఆధ్వర్యంలో నయనానందకరంగా పూజలు జరిపించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఆమనగల్లు లోని అన్ని హనుమాన్ దేవాలయాలు పచ్చటి తోరణాలతో,రకరకాల పూలమాలలతో, కాషాయపు రంగు జెండాలతో దేవాలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సంత బజార్ హనుమాన్ దేవాలయం పూజా కార్యక్రమాల్లో 9వ వార్డు కౌన్సిలర్ నాగిళ్ల జగన్,వార్తా విలేఖరి కోట్ల వెంకటేష్,జజ్జాల ఆనంద్,దాస్యం వంశీ, ముక్కరి వెంకటేష్, పాల్గొన్నారు. అలాగే మార్కండేయ స్వామి దేవాలయం ఆవరణ ముందు ఉన్న పంచముఖ హనుమాన్ మందిరం పూజా కార్యక్రమాల్లో దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ,ప్రముఖ సంఘ సేవకులు 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము,యంగలి యాదగిరి, కోట రాఘవేందర్,చిలుకూరు రమేష్,గుజ్జరి ప్రవీణ్,నక్క పెద్దయ్య,మసన మురళీధర్,గుర్రం సుధీర్, భావండ్ల నరసింహ, భావండ్ల స్వప్న,గుర్రం సునీత,మసన పెంటమ్మ,పట్టణ ప్రముఖులు, భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రేషన్ బియ్యం దందా చేస్తే జైలే

● పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ హెచ్చరిక



**చింతపల్లి, ఏప్రిల్ 2 నేటి దర్శిని ప్రతినిధి :** రేషన్ బియ్యంతో అక్రమ దందాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ హెచ్చరించారు. గురువారం ఘట్టుప్పల పోలీసుల చేత పట్టుబడిన అనుమానిత ప్రజా పంపిణీ బియ్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొందరు రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించడం అలవాటుగా మార్చుకున్నారని ఆక్షేపించారు. ఇలాంటి చర్యలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం దందాలో వరుసగా రెండు, మూడు సార్లు పట్టుబడిన వారిపై పి.డి యాక్ట్ కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో గ్రామాభివృద్ధి సాధ్యం

మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే నాగరాజు



● 99 రోజుల కార్యాచరణతో సమగ్ర గ్రామాభివృద్ధి ఎమ్మెల్యే

**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 2 (నేటి దర్శిని బ్యూరో):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కొత్తపెల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి , వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినదని, గ్రామాభివృద్ధికి ఇది కీలకమని ఆమె పేర్కొన్నారు.99 రోజుల కార్యాచరణలో ప్రతి అంశం ముఖ్యమని, గ్రామ సభలను సద్వినియోగం చేసుకుని గ్రామ సమస్యలను ప్రజలే ముందుకు వచ్చి పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించిన ఎమ్మెల్యే, టీఎస్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.మహిళల సాధికారత కోసం స్వయం సహాయక సంఘాల బలోపేతం, వడ్డీ రహిత రుణాలు, ఆర్థిక సహాయం వంటి పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు బీమా పథకాల ద్వారా పెట్టుబడి సహాయం, బీమా రక్షణ కల్పిస్తున్నామని వివరించారు.పంటల సాగులో సహజ పద్ధతులను ప్రోత్సహిస్తూ ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించి బాలల ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రత్యేక పోషకాహార పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలు, పెన్షన్లు, సహాయక పరికరాలు అందిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.తాగునీటి సమస్యల పరిష్కారానికి మిషన్ భగీరథ, సాగునీటి కోసం మిషన్ కాకతీయ వంటి ప్రాజెక్టులు కీలకంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే నాగరాజు వెల్లడించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని, గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వం అందించే అవార్డులను సాధించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి సిద్ధమైన ఆవుపేడ, గోవుమూత్రం, వేపాకులు వంటి ఆర్గానిక్ పద్ధతులను వినియోగిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఆరోగ్యమే మహాభాగ్యం అన్న భావనతో ప్రతి ఒక్కరు జీవించాలని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహాగాయత్రీ నగర్ కాలనీ అభివృద్ధిపై సమీక్ష చేసిన కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఏప్రిల్02 (నేటి దర్శిని):** ఉమ్మడి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని మహాగాయత్రీ నగర్ కాలనీలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీ వాసులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ప్రస్తుతం కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులు, అలాగే కాలనీ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి నిధులు కేటాయించిన స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కాలనీ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, కాలనీ ప్రధాన కార్యదర్శి మాలిగ లింగం కురుమ, గౌరవ అధ్యక్షులు రంగారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వంగూరు శ్రీనివాస్ యాదవ్ , అరవింద చారి, ఉమాకాంతరావు గారు పాల్గొన్నారు.

# ఇంధన ధరల భారంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ...

## లోకసభలో కేంద్రాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 2 (నేటి దర్శిని బ్యూరో):** పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని లోక్‌సభలో ప్రశ్నించారు. మార్కెట్ ఆధారిత ధరల విధానంతో రైతులపై అదనపు భారం పడుతోందని, సాగు ఖర్చులు పెరిగి రైతుల ఆదాయాలు దెబ్బతింటున్నాయన్నారు.వ్యవసాయ రంగానికి ప్రత్యక్ష ఉపశమనం కల్పించే విధంగా ప్రత్యేక ధరలు లేదా సబ్సిడీలు ఇవ్వాలని డిమాండ్ చేసిన వరంగల్ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కేంద్రం తీసుకుంటున్న చర్యలు రైతులకు సరిపోవడం లేదని అభిప్రాయపడ్డారు. పంటల రవాణా ఖర్చులు, ఎరువులు, యంత్రాల వినియోగం ఇంధనంపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో ధరల పెరుగుదల రైతులను ఆర్థికంగా కుంగదీస్తోందని అన్నారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి మాట్లాడుతూ ఇంధన ధరలు ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నిర్ణయిస్తాయని, అవసరమైతే కేంద్రం పన్ను తగ్గింపుల ద్వారా జోక్యం చేసుకుంటుందని తెలిపారు. గతంలో ఎక్సైజ్ సుంకాలను తగ్గించడం, ఇటీవల అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరల పెరుగుదల నేపథ్యంలో రూ.10 చొప్పున సుంకం తగ్గించడం వంటి చర్యలు తీసుకున్నామని చెప్పారు.అయితే, ఈ చర్యలు సాధారణ వినియోగదారులకు మాత్రమే పరిమితమై రైతులకు ప్రత్యేక ఉపశమనం కల్పించలేదన్నారు. వరంగల్ జిల్లాలో ఇంధన ధరలు స్వల్పంగా తగ్గినప్పటికీ, రైతులపై వాస్తవ భారంలో పెద్ద మార్పు లేదని తెలిపారు. ఇప్పటికైనా రైతులకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్రాన్ని కోరారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

## రక్తదానం అన్ని దానాల కంటే గొప్పది





**కర్మన్ ఘాట్, ఏప్రిల్02(నేటి దర్శిని):** అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని ఆదూరి గ్రూప్ స్వయంకృషి టీం పౌండర్ డైరెక్టర్ శ్రీనివాసరావు నెమ్మది అన్నారు. ఈ సందర్భంగా ఆదూరి గ్రూప్ సి ఎం డి రామాంజనేయులు జన్మదినాన్ని పురస్కరించుకొని లింగోజీ గూడ లోని ఎల్బీనగర్ బ్రాంచ్ లో వారు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 20 కోర్ క్లబ్ మెంబర్స్ఫూర్తిగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆదూరి సిఎండి రామాంజనేయులు ఆశయాలు సమాజానికి ఉపయోగపడాలని వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని స్వయంకృషి టీం ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆదుర్తి గ్రూప్ ఆధ్వర్యంలో మరెన్నో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి టీం మెంబెర్స్ కోల స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో వేసవిలో పర్యాటక ప్రాంతాలు కలకల....!



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 2 (నేటి దర్శిని బ్యూరో):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యాటక ప్రాంతాలు వేసవి సెలవులు ప్రారంభమవుతున్న దృష్ట్యా పర్యాటకుల కోసం సిద్ధమవుతున్నాయి. వరంగల్ నగరంలోని వరంగల్ కోట, పాకాల సరస్సు, భద్రకాళి దేవాలయం, కాకతీయుల కట్టడాలు, వేయి స్తంభాల గుడి, కాకతీయ చిల్డ్రన్ పార్క్, కుష్మహల్ , రామప్ప దేవాలయం, లక్నవరం సరస్సు ప్రసిద్ధి చెందాయి. 20 రోజుల్లో పాఠశాలలకు 48 రోజులు సెలవులు రానున్నాయి. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి విద్యార్థులు తల్లిదండ్రులతో పర్యటిస్తారు.

# ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసం గా పాటించాలి




**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 2 (నేటి దర్శిని బ్యూరో):** బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుల జయంతిలు ఏప్రిల్ మాసంలో వస్తున్నందున ఈ మాసాన్ని మహనీయుల మాసంగా పాటించాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పేర్కొన్నారు. కెవిపిఎస్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా పాటించేలా ప్రభుత్వంతో మాట్లాడతానని, మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: మంత్రి కొండా సురేఖ



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 2 (నేటి దర్శిని బ్యూరో):** బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ నగరంలోని దేశాయిపేటలోని 12వ, వార్డులో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజల వద్దకే పాలను అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రజల నుంచి వినపాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి ,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి తక్షణ వైద్య సాయం అందిస్తూ ప్రాణాలు కాపాడడమే ఈఎంటి ల లక్ష్యం

- వరంగల్ ఆయుర్వేద ఆసుపత్రిలో 108 అంబులెన్స్ ఈఎంటి దినోత్సవం



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 2 (నేటి దర్శిని బ్యూరో):** అత్యవసర సేవల ద్వారా అనేక మంది ప్రాణాలు కాపాడినందుకు గర్వంగా ఉందని 108 అంబులెన్స్ సేవల్లో పని చేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లు తెలిపారు. వరంగల్ ఆయుర్వేద ఆసుపత్రిలో 108 అంబులెన్స్ సేవలో పనిచేస్తున్న సిబ్బంది నేషనల్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. భవిష్యత్తులో మరింత నిబద్ధతతో సేవలు అందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. తమ వృత్తికి ప్రత్యేక గుర్తింపు గా ఒకరోజు ఉండటం గర్వకారణమని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది కాలంలో తాము కాపాడిన ప్రాణాలను సాధించిన విజయాలను ఈ వేడుకలో గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 108 ఈఎంటి సిబ్బంది పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయస్వామి ఆశీర్వాదం...అందరికీ శుభం





- అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న
- బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

**మిడ్జిల్, ఏప్రిల్0 2, (నేటి దర్శిని ప్రతినిధి):** హనుమాన్ జయంతి సందర్భంగా మిడ్జిల్ మండలం మున్ననూర్ గ్రామం నుండి హనుమాన్ శోభయాత్ర ఉరుకొండ పేట ఆంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగించడం జరిగింది, మున్నూనూర్ దేవాలయంలో సీత రామాంజనేయ స్వామిని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మున్నూనూర్ దేవాలయం దగ్గర పూజలు నిర్వహించి శోభయాత్ర ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, భక్తికి ప్రతీకగా, స్వామికి ఒక గొప్ప సేవకునిగా కొనియాల పడుతున్న ఆ ఆంజనేయస్వామిని మనందరికీ ఒక మార్గదర్శిగా, ఆయనలాగే భగవంతునిపై ఒక భక్తి భావంతో ప్రతి ఒక్కరు మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పల్లె తిరుపతి, మల్లికార్జున్ రెడ్డి, రాఘవరెడ్డి, వెంకటయ్య, మధు, రాజిరెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మణ్, బండారు రవి శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు....

# శ్రీకాశీ విశ్వేశ్వర దేవస్థానంలో హనుమాన్ జయంతి

- ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.

**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 2 (నేటి దర్శిని బ్యూరో):** వరంగల్ తూర్పు నియోజకవర్గం కాశిబుగ్గలోని శ్రీకాశీ విశ్వేశ్వర దేవస్థానంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో అర్చకులు నిర్వహించిన108 హనుమాన్ చాలీసా మహా పారాయణం వేడుకలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులతో నగర ప్రజలకు ఆరోగ్యం, శక్తి, విజయం ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు



గడల కుమార్, బిజెపి జిల్లా నాయకులు పైర్ల ఆనంద్, ఎరుకల రఘునారెడ్డి, గుర్రాల సత్యనారాయణ, రాఘువాచారి , మండల నాయకులు ముచర్ల ప్రభాకర్, మామిడాల సతీష్, చింతానూరి రాము, కందుకూరి శ్రీనివాస్, గడ్డం భాస్కర్, బీజేవైఎం జిల్లా నాయకులు ఆడేపు రవిరామ్ పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

- పాలడుగు ప్రభావతి,జిల్లా ప్రధాన కార్యదర్శి

**నల్గొండ,ఏప్రిల్ 02 (నేటి దర్శిని):** వంటింటి గ్యాస్ ధరలను యుద్ధం పేరుతో పెంచడం అన్యాయమని, వెంటనే తగ్గించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. ఈ రోజు నల్లగొండ మండలం అనంతారం గ్రామంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ధరలు అమాంతం పెరిగిపోయాయని, దీంతో సామాన్య ప్రజలు తినలేని, కొనలేని పరిస్థితుల్లోకి నెట్టబడ్డారని



ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలను గాలికొదిలేసి, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేశారని ఆమె విమర్శించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. మహిళలకు నెలకు రూ.2500, విద్యార్థులకు స్కూటీలు, ఉచిత విద్య మరియు వైద్యం అందించాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మురికి కాలువలు వంటి మౌలిక వసతులు అభివృద్ధి చెందకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెండింగ్ బిల్లులు కూడా చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మహిళలంతా ఐద్వా సంఘంలో సభ్యులుగా చేరి, తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు, పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి కొండ అనురాధ, శాఖ కార్యదర్శి కమ్మపాటి లక్ష్మి, అధ్యక్షురాలు వెలుగు పున్నమ్మ, నాయకురాలు రుద్రాక్ష హేమలత, నాంచారమ్మ, యాదమ్మ, పార్వతమ్మ, అంజమ్మ, అలివేలు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ముప్పారం సిసి రోడ్డు పనులు ముందు కదిలేనా...

- మూడు సంవత్సరాలుగా నిలిచిపోయిన ముప్పారం సీసీ రోడ్డు పనులు
- గుంతల మయం రహదారి... ముప్పారం గ్రామ ప్రజల నానా యాతన
- శాంక్షన్ అయ్యి ఏళ్లు గడిచినా పనులు ప్రారంభం కాలేదు




**నిడమానూరు, ఏప్రిల్ 2 (నేటి దర్శిని):** నిడమానూరు మండలంలోని ముప్పారం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఆర్ఈడీబీ ద్వారా శాంక్షన్ మంజూరు అయి దాదాపు మూడు సంవత్సరాలు గడిచినా పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. టెండర్ ద్వారా పనుల హక్కులు పొందిన కాంట్రాక్టర్ ఇప్పటివరకు నిర్మాణ పనులు మొదలు పెట్టకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు కిలోమీటర్ మేర ఉన్న ఈ రహదారి ప్రస్తుతం గుంతలతో నిండిపోయి ప్రయాణానికి పూర్తిగా అనర్హంగా మారింది. గ్రామ ప్రజలతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా ఈ మార్గం ద్వారా రాకపోకలు సాగించాల్సి రావడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రభుత్వం చొరవ తీసుకుని సీసీ రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని ముప్పారం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై కాంట్రాక్టర్‌ను సంప్రదించడానికి ప్రయత్నించగా, ఆయన ఫోన్ అందుబాటులోకి రాకపోవడంతో స్పందన లభించలేదు.




# 'రామాయణ' నుంచి రాముడి గ్లింప్స్ విడుదల..

## రణబీర్ లుక్‌కు అదిరిపోయే స్పందన

బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' నుంచి తాజాగా కీలక అప్డేట్ వెలువడింది. దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రంలో రాముడిగా నటిస్తున్న రణబీర్ కపూర్‌కు సంబంధించిన గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. నమిత్ మల్హోత్రా నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన గ్లింప్స్‌తో ఆ అంచనాలు మరింత పెరిగాయి.ఈ గ్లింప్స్‌లో రణబీర్ కపూర్ రాముడిగా ఎంతో గంభీరంగా, శాంత స్వభావంతో కనిపిస్తున్నారు. సంప్రదాయ వేషధారణలో ఆయన లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా ఆయన ముఖంలో కనిపించిన ప్రశాంతత, ధైర్యం, దైవత్వం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. చిత్రంలో సీతగా సాయి పల్లవి నటిస్తుండగా, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. విజువల్స్, గ్రాఫిక్స్, నిర్మాణ విలువలు అంతర్జాతీయ స్థాయిలో ఉండనున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి భాగాన్ని 2026 దీపావళి సందర్భంగా విడుదల చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రంతో భారతీయ ఇతిహాసమైన రామాయణాన్ని ప్రపంచ స్థాయిలో కొత్తగా పరిచయం చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. దాదాపు ఈ చిత్రానికి 4వేల కోట్ల బడ్జెట్ కేటాయించినట్టు సమాచారం. తాజా గ్లింప్స్ విడుదలతో 'రామాయణం'పై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. రాబోయే రోజుల్లో టీజర్, ట్రైలర్ విడుదల చేసి ఈ చిత్రంపై మరింత హైప్ సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# 'డెకాయిట్' ట్రైలర్‌కు డేట్ ఫిక్స్..

## అంచనాలని పీక్స్‌కి తీసుకెళుతున్న అడివి శేష్




టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. షనీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రివెంజ్ డ్రామా, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మేళవింపుగా రూపొందుతోంది. కథ, ట్రీట్‌మెంట్ పరంగా కొత్తదనం చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు చిత్ర బృందం చెబుతోంది. ఈ చిత్రంలో శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్ నటించడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను సృష్టించాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 10, 2026న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఇక తాజాగా సినిమా ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ అభిమానులతో సోషల్ మీడియా ద్వారా ముచ్చటిస్తూ కీలక ప్రకటన చేశాడు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'డెకాయిట్' ట్రైలర్‌ను ఏప్రిల్ 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించాడు. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరుగుతాయని మేకర్స్ ధీమాగా ఉన్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో కనిపించనుండటం విశేషం. వారి పాత్రలు కథకు బలాన్ని అందించనున్నాయని టాక్ వినిపిస్తోంది. సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందిస్తుండగా, టెక్నికల్‌గా కూడా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని చిత్ర యూనిట్ చెబుతోంది. అడివి శేష్ తన కెరీర్‌లో ఎప్పుడూ కంటెంట్ ఆధారిత సినిమాలతోనే గుర్తింపు పొందాడు. ఇప్పుడు 'డెకాయిట్'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటాడా అన్న ఆసక్తి నెలకొంది. మొత్తానికి ట్రైలర్ రిలీజ్‌తో 'డెకాయిట్'పై ఉన్న హైప్ మరింత పెరగడం ఖాయం. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

# వందో సినిమాలో పాతికేళ్ల యువకుడిగా?



అగ్ర నటుడు నాగార్జున తన ప్రతిష్టాత్మక వందవ చిత్రం షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. రా.కార్తీక్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా గురించి నాగార్జున కొన్ని ముఖ్యమైన విషయాలను వెల్లడించారు. ఇంకా ఈ సినిమా పేరును ఖరారు చేయలేదని, షూటింగ్ మాత్రం 45శాతం పూర్తయిందని నాగార్జున తెలిపారు. సున్నా నుంచి కోటీశ్వరుడిగా ఎదిగిన ఓ వ్యక్తి ప్రయాణాన్ని ఇందులో చూస్తారని, తండ్రీకూతుళ్ల అనుబంధం చుట్టూ ఈ సినిమా కథ నడుస్తుందని, ఇది పూర్తిస్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్ అనీ నాగార్జున చెప్పారు. ఇదిలావుంటే.. ఈ సినిమాలో నాగార్జున పాతికేళ్ల నుంచి 60ఏండ్ల వరకూ రకరకాల వయసుల్లో కనిపిస్తారట. ముఖ్యంగా పాతికేళ్ల యువకుడిగా కనిపించేందుకు 'డీ-ఏజింగ్' టెక్నాలజీని వాడుతున్నట్టు తెలిసింది. అన్నపూర్ణ స్టూడియోస్ భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ చిత్రంలో టబు, సుస్మితా భట్, విజయేంద్ర కీలక పాత్రధారులు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే తెలియరానున్నాయి.

# తెలుగులో తొలి ఎఐ చిత్రం... అంబ ద రివెంజ్



తెలుగు సినీ పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికే విధంగా.. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో రూపొందుతున్న తొలి ఫీచర్ ఫిల్మ్ 'అంబ' ద రివెంజ్' ప్రేక్షకుల ముందుకు రానుంది. సాంకేతిక విప్లవాన్ని తెరపైకి తీసుకువస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. హనుమాన్ విజయోత్సవం సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ చిత్రాన్ని నిర్మాత శ్రీకాంత్ రెడ్డి కుందూరు నిర్మిస్తుండగా.. రాణి మాడిసన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇక జయవర్ధన్ మాడి క్రియేటివ్ డైరెక్టర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శ్రీ లలితకళా ఫిలిమ్స్, నక్క తోక ఫిల్మ్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. పౌరాణిక ఇతిహాసమైన మహాభారతంలోని శక్తివంతమైన పాత్ర అంబ కథను ఆధారంగా తీసుకుని ఈ చిత్రాన్ని వినూత్నంగా తెరకెక్కిస్తున్నారు. ఆధునిక సాంకేతికతతో పాటు ఏఐ టూల్స్ వినియోగంతో విజువల్స్, పాత్రల రూపకల్పన, కథన నిర్మాణం వంటి అంశాలను కొత్త శైలిలో ఆవిష్కరించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది.



# క్యూట్ స్మైల్‌తో కుర్రకారుని కట్టిపడేస్తున్న పాయల్ రాజ్ పుత్

పాయల్ రాజ్ పుత్.. తొలి సినిమాతోనే అందం, అభినయంతో పాటు రొమాంటిక్ సీన్స్ లోనూ నటించి మెప్పించింది ఈ అందాల భామ. ముఖ్యంగా కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చి డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది. కానీ ఆతర్వాత ఈ బ్యూటీ సినిమాల్లో బిజీ అవ్వలేకపోయింది. ఈ హాట్ బ్యూటీ తెలుగులో మొత్తం 12 సినిమాల్లో నటిస్తే కేవలం రెండు మాత్రమే హిట్టయ్యాయి. అయినా కూడా క్రేజ్ మాత్రం విపరీతంగా సొంతం చేసుకుంది. ఆర్ఎక్స్ 100 మూవీతో తెలుగు తెరకు పరిచయమైంది ఈ అందాల భామ. ఆ సినిమాలో అదరగొట్టేసింది. తొలి సినిమాతోనే కుర్రాళ్ల గుండెల్లో స్థానం సంపాదించుకుంది. అజయ్ భూపతి దర్శకత్వం వహించిన ఈ సినిమా భారీ వసూళ్లు రాబట్టింది. అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసిన ఈ వయ్యారి.. తొలి చిత్రంలో ఓ రేంజ్ రొమాంటిక్ సన్నివేశాల్లో కనిపించింది ఈ వయ్యారి భామ.ఆతర్వాత వరుసగా ఎన్టీఆర్: కథానాయకుడు, =ఱశలవ్, వెంకీమామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, మాయపేటిక, మంగళవారం వంటి చిత్రాల్లో నటించింది. నటనపరంగా ఈ ముద్దుగుమ్మకు మంచి మార్కులు పడ్డా కూడా హిట్స్ మాత్రం రాలేదు. దాంతో మెల్లగా అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ వైరలవుతున్నాయి. క్యూట్ స్మైల్ తో క్రేజీ ఫోజులిచ్చింది పాయల్. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం లెజెండ్ శరవణన్ తో కలిసి లీడర్ అనే సినిమా చేస్తుంది. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఏడేళ్ల కల సాకారం కాబోతోంది

## రామాయణ దర్శకుడు నితీశ్ తివారీ



బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, దర్శకుడు నితీశ్ తివారీ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న భారీ చిత్రం 'రామాయణ' సినిమాకు సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను గురువారం చిత్రబృందం విడుదల చేసింది. రాముడి పాత్రలో రణ్‌బీర్ లుక్ ఎలా ఉంటుందనేది ఈ వీడియోతో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దర్శకుడు నితీశ్ తివారీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ క్షణం కోసం తాను ఏడేళ్లుగా ఎదురుచూస్తున్నానని చెప్పారు. రామాయణ' కోసం సుమారు ఏడు సంవత్సరాల నుంచి వర్క్ చేస్తున్నా. చిత్రీకరణ ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. కాకపోతే, గత ఏడేళ్లలో ప్రతిక్షణం నాకు గుర్తుకొచ్చింది ప్రేక్షకులు మాత్రమే. ప్రేక్షకుల రియాక్షన్ ఎలా ఉంటుందా? అని ఎదురుచూస్తూ సమయాన్ని గడిపా. ఈరోజు మీ అందరి రియాక్షన్ చూసిన తర్వాత నా ఎదురుచూపులకు తగిన ప్రతిఫలం దక్కిందని నితీశ్ తివారీ అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం ప్రపంచవ్యాప్తంగా 10,000 మంది వర్క్ చేస్తున్నారని టీమ్ ప్రకటించింది.

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365